RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 348 పేజీలు - 08 శుక్రవారం 07 నవంబర్ 2025

## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.





## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ మిగతా2లో...

## వందేమాతరానికి 150 ఏళ్లు



- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 06:** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, మిగతా2లో...

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తొలి అక్షరం/తిరుమల, నవంబర్ 06:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి మిగతా2లో...

## కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

- ఓడించడానికి జూబ్లీహిల్స్ ఎన్నికను ఒక అవకాశంగా వారు భావిస్తున్నారు
- ఓటమి భయంతోనే రేవంత్ కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీలో ప్రచారం
- కాంగ్రెస్ నేతలు ఎన్టీఆర్ విగ్రహాలను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుంది
- హెూంశాఖకు కాదు.. రేవంత్‌రెడ్డికి సహాయ మంత్రిగా బండి సంజయ్
- ఓ టీవీ చానల్‌తో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. జూబ్లీహిల్స్ మిగతా2లో...

## బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి



**తొలి అక్షరం/పాట్నా,నవంబర్ 06:** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో మిగతా2లో...



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### మూడ్రోజుల పాటు మందు బంద్

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మిగతా2లో...

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిగతా2లో...

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్6:** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మిగతా2లో...

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్



2లో

# బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

# డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

**• ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 6:** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.




# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య్ర పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**• ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 06:** టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎలాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలను తమకు వచ్చిన గొప్ప అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే ఓటమి భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 14 మంది మం త్రులు కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక ఉప ఎన్నిక కోసం కుల సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ పలు విషయాలను వెల్లడించారు. కేసీఆర్‌ను మిస్ అవుతున్నామన్న భావన ప్రజల్లో కనిపిస్తున్నదని, రెండేండ్ల అనంతరం వచ్చిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలని చూస్తున్నారని తెలిపారు. మూడోసారి 2023 ఎన్నికల్లో గెలిచిన గోపీనాథ్‌కు 16 వేల మెజార్టీ వచ్చిందని, నవంబర్ 14న ఆ మెజార్టీ దాటిపోతుందని ధీమా వ్యక్తంచేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసిబి సోదాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 6:** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

# అంబేద్కర్ అవార్డు గ్రహీత శనిగరపు రాజేందర్

- అంబేద్కర్ నేషనల్ సేవ అవార్డు అందుకున్న అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్




తొలి అక్షరం/గణపురం 06: రోజున హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియం లో స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ గారి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధాన చేయడం జరిగింది అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గా శనిగరపు రాజేందర్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి డాక్టర్ టీవీ రామకృష్ణ ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్ శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ చేతుల మీద స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగింది మమ్మల్ని గుర్తించి అవార్డు అందించిన స్ఫూర్తి సేవా సమితి వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# విపత్తు నష్టాలను నివారించడానికి మండల స్థాయి అధికారుల సమీక్ష

- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తాసిల్దార్ కృష్ణవేణి ఆధ్వర్యంలో



తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 6:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తాసిల్దార్ కృష్ణవేణి తో కలిసి మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తు నిర్వహణ గురించి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అన్నారు రాబోయే విపత్తుల వల్ల జరిగే నష్టాలను నివారించడానికి దీర్ఘకాలిక సమస్యల కొరకు మండల స్థాయి అధికారుల నుండి ప్రణాళికలు తీసుకోవడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు పంచాయతీ రాజు రోడ్లు భవనాలు నీటిపారుదల ఐటీడీఏ విద్యుత్ మిషన్ భగీరథకు సంబంధించిన ఇంజనీర్లు మరియు ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ వెటర్నరీ అధికారి మండల సర్వేయర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొనడం జరిగింది.

# సుడిగాలి బీభత్సం

- పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- సుమారు 30 నుండి 45 ఎకరాలలో పంటలు ధ్వంసం





తొలి అక్షరం/భూపాలపల్లి: బారి సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళడానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పండ్లు,గాజుల పంపిణీ




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 6: వందేమాతరం ఫౌండేషన్ మరియు ఆర్య జనని ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన శ్రీమంతోత్సవం కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు తరపున 300 మంది గర్భిణీ స్త్రీలకు గాజులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం నిర్వాహకులు రవీంద్ర,లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ప్రెసిడెంట్ సూర్నం రామ నరసయ్య, జిఎంటి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ కూల్ గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,పిజెడ్ సి ప్రతాపని వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, సూర్నం శోభ రాణి, పాలడుగుల అనురాధ,ముడుపు సరితా రెడ్డి, బోనగిరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఈఓ

- రైతు బీమా కోసం వెళితే లంచం ఇవ్వాల్సిందే అంటూ వేధింపులు
- బాధితుడు పదివేలు ఇస్తుండగా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి సాంబయ్య




తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 6:మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం నీలి కుర్తి గ్రామా క్లస్టర్ కి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపల్లి సందీప్ పదివేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్టు ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆనేపురం గ్రామానికి చెందిన రైతుబిక్కు అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందాడు బాధిత కుటుంబ సభ్యులు రైతు బీమా క్లియరెన్స్ కోసం వెళ్లగా 20వేల రూపాయలు డిమాండ్ చేసినట్టు బాధితులు అంత పెద్ద మొత్తంలో ఇవ్వలేనని అనగా లేదు కచ్చితంగా ఇవ్వాల్సిందే అంటూ ఒత్తిడి చేసినట్టు తెలిపారు చేసేదేం లేక రైతు 10 వేల రూపాయలు ఇస్తా అని ఒప్పుకున్నట్టు తెలిపారు అనంతరం అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు ఈ మేరకు అతనిపై వల పన్నిన ఏసీబీ అధికారి మండలంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో బార్ షాప్ వద్ద మృతుడి కుమారుడు గురువారం ఏఈఓ సందీప్ కు పదివేల రూపాయలు లంచం అందజేస్తున్నగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు డిఎస్పి సాంబయ్య తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు ఏఈఓపై కేసు నమోదు చేసి శుక్రవారం ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 కి డయల్ చేయండి అని తెలిపారు బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు

# నవంబర్ 14న చలో మహబూబాబాద్

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 3వ మహా సభని జయప్రదం చేయండి**

**KGKS మండల అధ్యక్ష కార్యదర్శులు. ఈరగాని శ్రీనివాస్, మొగుళ్ల యాకన్నా**



తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 6: కల్లుగీత కార్మిక సంఘం 3వజిల్లా మహాసభ పోరాటాల పురిటి గడ్డ మహబూబాబాద్ పట్టణంలో నవంబర్ 14 తేదీ న నిర్వహిస్తున్నామని ఈ మహాసభలని జయప్రదం చేయాలనీ, నీలుకుర్తి లో సంఘం మహాసభ కరపత్రం ను ఆవిష్కరించరు, ఈ సందర్భంగా జరిగిన సంఘం సమావేశం నీలీ కుర్తి గ్రామం లో గాదాగాని నాగన్న అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు.ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లు గీత వృత్తి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది. అందుకు తగిన ప్రణాళిక రూపొందించడం కోసం జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో kGks మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్,కల్లు గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు గాదాగాని కృష్ణ, ఆకుల శ్రీశైలం,గదానని నాగన్న, బాల సత్తయ్య, మారగని నర్సయ్య, చిత్తలూరి రామూర్తి, గాదాగాని ఐలయ్య, సత్తయ్య, కంట్లం, పొడిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లిలతో కలసి ప్రచారంలో పాల్గొన్న విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా గురువారం రోజు ఉదయం రహమత్ నగర్లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులతో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆరెస్ పాలనలో చేసిన మోసలు,కాంగ్రెస్ ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలుపుతూ ఓట్లను అభ్యర్థించారు.స్థానిక బిడ్డ నవీన్ యాదవ్ కు ఓటు వేసిగెలిపించాలని కోరారు.వీరి వెంటా ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జననివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దు

**ఆత్మకూరు(ఎం)మండల బిజెపి పార్టీ మండల కమిటీ**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:జననివాసాల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయొద్దని ప్రభుత్వ అధికారులను భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ తరపున కోరుతున్నాం.ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ జననివాసాల మధ్యలో వైన్స్ ఉండడం కారణంగా ప్రశాంతత కోల్పోతామని మద్యం దుకాణాల ఏర్పాటు వల్ల మహిళలకు చిన్న పిల్లలకు రక్షణ కరువయ్యే అవకాశం ఉందని గతంలో ఆత్మకూరులో జనావాసాల మధ్యలో వైన్స్ ఉండడం వల్ల అనేక అనేక రోడ్డు ప్రమాదాలు జరిగినాయి మరియు సాయిబాబా దేవాలయానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళలకు ఇబ్బంది కలిగింది.ఈ విషయాన్ని ఆప్కారి అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ప్రజలు ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న మామూళ్ల మత్తులో పట్టించుకోలేదు. గ్రామానికి దూరంగా మద్యం షాపులు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తున్నదని మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు.

# సీఐ రాజ్ కుమార్ గౌడ్‌నీ సన్మానించిన సీతారాంపురం పాఠశాల బృందం




తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 6: మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల 135 మంది విద్యార్థులకు సుమారు 40000 విలువైన షూ మరియు సాక్స్ వితరణ చేసినందుకు గాను మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ యస్ రాజ్ కుమార్ గౌడ్ ని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.అర్జున్ నాయక్ మాట్లాడు తూ బడుగు,బలహీన వర్గాల విద్యార్థులను చూసి చలించి షూ అందజేయడం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



తొలి అక్షరం/గణపురం:06: బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మొగిలిచర్ల విజయ– ప్రభాకర్ గార్ల ఏకైక పుత్రిక నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి లికీర్తన" ని ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ PACS చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు కుమారస్వామి, నాయకులు మార్త శ్రీనివాస్, దాసరి రాములు, అట్కాపురం బీష్మచారి, చింటు, మధు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు


# కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్**



తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 6: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వాగ్యా నాయక్ తండా కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా చిట్టిబాబు కాలికి గాయం కాగా ఇంటికెళ్లి పరామర్శించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డి సి సి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, జనగాం వెంకన్న, ఎర్ర రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించారు

# మాజీమంత్రి హరీష్ రావు తండ్రి దశదినకర్మకు హాజరైన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06: హైదారాబాద్ నార్సింగి ఓం కన్వెన్షన్ హాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం: ఏన్కూర్ ఎస్సై




**తొలి అక్షరం/ఏన్కూర్ 6 నవంబర్:** ఏన్కూర్ TGRJC రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై అవగాహన కార్యక్రమం...సైబర్ నేరం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు.

## కోడూరి కావ్య హాల్దీ కార్యక్రమానికి హాజరైన మాజీ పిఎసి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు




**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 6:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన స్నేహ ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ కోడూరి సంధ్యా రాణి - అశోక్ కుమార్ ల ప్రథమ పుత్రిక కోడూరి కావ్య హల్దీ కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గిరగాని శ్రీనివాస్ దంపతులు, చల్లా పారిజాతం -నాగార్జున్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో నిరసన




**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 06:** పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ పీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేకపోవడం సిగ్గుచేటు... గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మరియు ఇంజనీరింగ్ కాలేజీలు స్వచ్ఛందంగా బంధు చేసుకొని ఉన్న కనీసం ప్రభుత్వం వారితో చర్చలు జరుపకపోవడం బాధాకరం... ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కాలేజీ యజమాన్యాలతో చర్చలు జరిపాలని వారు అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్,సాయి,బన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడాలి




**తొలి అక్షరం/మంచిర్యాల జిల్లా, నవంబర్ 6:** తాండూర్ సీఐ దేవయ్య తన కార్యాలయం ఆవరణలో రౌడీ షీటర్లతో సమావేశమై, వారిని నేర ప్రవృత్తిని విడనాడాలని కోరారు. మంచి ప్రవర్తన కనబరిస్తే, అధికారుల సూచన మేరకు భవిష్యత్తులో వారి రౌడీ షీట్లను తొలగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 'రౌడీ షీటర్' అనే పదం వారి పిల్లల భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందని ఆయన గుర్తు చేశారు.

## సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 6:** ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు.మండలంలోని చెర్లపాలెం గ్రామంలో తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో మూడవరోజు గురువారం ప్రత్యేక శిబిరం కొనసాగింది. దానిలో భాగంగావలంటీర్లు గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పరిసరాలలో శ్రమదానం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యనాయక్, డాక్టర్ సుజాతలతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడారు.విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు సేవాగుణాన్ని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని, మానవసేవే మాధవ సేవ అని పేర్కొన్నారు.జాతీయ సేవా పథకం క్యాంపులో పాల్గొనడం ద్వారా అందించే సర్టిఫికెట్ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్-ఎస్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ సీ కోఆర్డినేటర్ వై. రవీంద్రారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పార్వతి, శ్రీనివాస్, విజయ్ , రాధిక, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో ఆరోగ్యం సాధ్యం

- తొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 6 :** క్రీడలతో మానసిక శారీరక, ఆరోగ్యం సాధ్యమని తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు.ట్రస్మా ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వెలికట్ట శివారు అభ్యాస్ పాఠశాల ఆవరణలో ఇంటర్ స్కూల్ గేమ్స్ పేరిట విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.విజేతలకు ట్రస్మా ప్రతినిధులు బహుమతులు అందించారు.ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కోశాధికారి కేతిరెడ్డి నరేష్ రెడ్డిలతో కలిసి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడారు. క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, నిత్యజీవితంలో క్రీడలను భాగంగా చేసుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే వారి ఆలోచనా సామర్థ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. యువకులు, విద్యార్థులు సామాజిక మాధ్యమాల కు బానిస కావద్దని, ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పలు క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని రూపొందించి క్రీడలకు ప్రాధాన్యమస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ దామర సరేష్, వికాస్ పాఠశాల డైరెక్టర్ రేగురి వెంకన్న, ట్రస్మా రాష్ట్ర నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు ముత్తినేని జయప్రకాష్, ట్రస్మా జిల్లా కోశాధికారి కేతిరెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లపల్లి రమేష్ గౌడ్,మండల ట్రస్మా అధ్యక్షులు వేముల రమేష్, బట్ట మేకల కృష్ణ పాల్గొన్నారు

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:**మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిలింది.ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న దివాలా కోర్ రేవంత్ రెడ్డి సర్కార్.మోత్కూర్ మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి,పత్తి పంటలు నేలకొరిగి చేతికి రాక దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ.దాంతో అప్పులపాలై మనోవేదనకు గురి అయ్యి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ముందు చూపుతోనే రైతుల శ్రేయస్సు కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం. అటువంటి పథకాన్ని అమలు చేయకుండా రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతుంది.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని పటిష్టంగా అమలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.రైతులను నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని బిజెపి మోత్కూరు మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మోత్కూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ,భీమిడీ తిరుమల్ రెడ్డి,తదితరు పాల్గొనడం జరిగింది.

## కవితా పఠనం చేసినందుకు ప్రశంసా పత్రం అందుకున్న కవయిత్రి పత్తిపాటి మంజుల




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల పత్రికల వారితో మాట్లాడుతూ భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నవంబరు 05 తేదీనాడు త్యాగరాజు గానసభలో నాకూనచ్చినకవిత కార్యక్రమంలో పాల్గొని కవితా పఠనం చేసినందులకు ప్రశంసా పత్రాన్ని ఇచ్చి పుస్తక ప్రచురణ చేసినారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మరియు కవులు పాల్గొన్నారు



## సేవా తరుణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 6:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్య జనని మరియు వందేమాతరం ఫౌండేషన్ నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు గాజులు పంపిణీ, జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప-అనిల్ కుమారుడు వజినపల్లి అనుదీప్ పుట్టినరోజు సందర్భంగా కంటే పాలెం రోడ్డు లోని వాటి మీద సాయిబాబా గుడి వద్ద అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా సిడబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి,డాక్టర్ అనుపమ లు పాల్గొని మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు మహిళలు సానుకూలమైన ఆలోచనా విధానాన్ని కలిగి ఉండాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, శిశువు గర్భంలో ఉన్నప్పుడే అన్నిటి గురించి వినడం తెలుసుకోవడం, ఒత్తిడిని అనుభవించడం వంటివి కూడా జరుగుతుందని, తల్లి గర్భంలో ఉండగానే ప్రహ్లాదుడు నారదుడు ఉపదేశించిన నారాయణ మంత్రానికి ప్రభావితుడయ్యాడని, ఆ కారణంగానే ఆయన భాగవతోతముడు అయ్యాడని, అభిమన్యుని చరిత్ర కూడా అలాంటిదేనని తెలియజేశారు. వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీంద్ర మాట్లాడుతూ సంస్కారవంతులైన,దైవం పట్ల భక్తిశ్రద్ధలు కలిగిన తల్లులు ఉన్న ఇళ్లలోనే ఉన్నతమైన వ్యక్తులు జన్మిస్తారని స్వామి వివేకానంద తెలియజేశారని గుర్తు చేశారు. అనంతరం వచ్చిన గర్భిణీ స్త్రీలకు మంగళహారతుల మధ్య పసుపు కుంకాలతో పూలు,పండ్లు,గాజులు, డ్రై ఫ్రూట్స్ తో తయారుచేసిన లడ్డూల బాక్స్, పౌష్టికమైన ఆకుకూరలు కూరగాయలతో తయారు చేసిన కిట్ ఇచ్చి వేద పండితులచే ఆశీర్వదించి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్ లక్ష్మీప్రసన్న, జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ రామ నర్సయ్య, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్,సేవా తరుణి సెక్రటరీ లయన్ కూన పద్మావతి, ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి,లయన్ వరలక్ష్మి, లయన్ విమల, లయన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కి వినతిపత్రంద అందచేసిన గీతా పనివారల సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తాసిల్దార్ లావణ్యకి గీత పనివారల సమస్యలపై గీత పని వరల సంఘం ఆధ్వర్యంలో వివిధ రకాల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం తాసిల్దార్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గీత పని వారిలా సంఘం మండల అధ్యక్షులు దుర్గపతి నరసయ్య మాట్లాడుతూ తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 13 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను చెల్లించాలి.గీత వృత్తిలో మరణించిన కార్మికునికి ఐదు నుండి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.ప్రతి ఒక గీత కార్మికుడికి సేఫ్టీమోకులు అందజేయాలి.ప్రతి గ్రామంలో ఉన్నటువంటి పంచరాయి గవర్నమెంటు భూములలో ఈత,ఖర్జురా కొబ్బరి చెట్లను పెంచాలి.జిల్లా,మండల కేంద్రాలలో కల్లు నీర శీతల పానియ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.కల్లు గీతవృత్తికి కేంద్ర రాష్ట్ర అభివృద్ధి పథకాలను వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ గీత వృత్తి దారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన సమరయోధుడు మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవ చేసిన కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో పొందుపరచాలని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై అతని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి నయీమ్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్ది రాములు,గీత పని వారల సంఘం నాయకులు మెరుగు మల్లేషు,తాళ్లపల్లి జగన్నాథం,సుదగని ఆగయ్య, పరకాల అంజయ్య,మాధ ఉపేందర్ కట్టే కోల అబ్బ సాయిలు,దంతూరి ఎల్లయ్య బత్తిని లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో కూడా వస్తాకొండూరు నుండి జేబీఎస్‌కు బస్ సౌకర్యం కల్పించాలి

సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామం నుండి జేబీఎస్ సికింద్రాబాద్ స్టేషన్ కు వయా సుద్దాల బ్రాహ్మణపల్లి బస్ సర్వీసును సెలవు దినాల్లో కూడా కొనసాగించుటకు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీకృష్ణని కలసి వినతి పత్రం అందజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుండాల మండలం వివిధ గ్రామాల ప్రజలు వారి యొక్క ప్రజా రవాణా సౌకర్యార్థం రోజు నడిచే బస్ సౌకర్యం సెలవు రోజుల్లో కూడా కొనసాగించాలంటూ గుండాల మండలం సుద్దాల బ్రాహ్మణపల్లి గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో గుట్ట మేనేజర్ కి వినతి పత్రం అందజేసి బస్ అసౌకర్యం వల్ల కలిగే ఇబ్బందులను ఇబ్బంది పడుతున్న ప్రజలను విద్యార్థులను ఉద్దేశించి బస్సును సెలవు దినాల్లో కూడా కొనసాగించాలని విజ్ఞప్తిచేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ తాజామాజీ సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ తాజామాజీ సుద్దాల గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్,తాజామాజీ వార్డు సభ్యులు జంపాల భవ్య సోమన్న, మరియు బ్రాహ్మణ పల్లి బండారు సత్తయ్య,తదితర నాయకులతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని డిపో మేనేజర్ కృష్ణ మురళికి అందజేశారు.

# నాలుగవ రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బంద్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరవధిక బంద్ గురువారం నాటికి నాలుగవ రోజుకూ చేరుకున్నది. ఈ సందర్భంగా నేడు భువనగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ధర్నా నిర్వహించారు. అనంతరం డి.ఏ.ఓ రాధకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల అసోసియేషన్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ"నాలుగవ రోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు బంద్‌లో పాల్గొన్నాయి.కళాశాలల ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దెబ్బతింటోంది.ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి.స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మరింత తీవ్రంగా జరుగుతాయి,"అని అన్నారు.శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యతతో వ్యవహరించాలి.ప్రైవేట్ కళాశాలలు విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.బకాయిలు విడుదల చేస్తేనే కళాశాలలు సజావుగా కొనసాగుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మనిపాల్ రెడ్డి, అలాగే పలు కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

- రెడ్లవాడ సోసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 6:** నెక్కొండ మండలం రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,దూదిమెట్ల కొమురయ్య ,వ్యవసాయ అధికారులు మాజీ ఎంపీటీసీ రవి,రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దుది మెట్ల రాజమౌళి, రావుల వేణు,సుంకర బోయిన ఐలయ్య, అజ్మీర్ మంగ్య నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివలాల్ నాయక్, బాలాజీ, వెంకట్రామ్ రైతులు పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డిగూడెం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

- వ్యక్తికి గాయాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:**

యాదాద్రి మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోనీ ప్రధాన రహదారిపై కింగ్స్ దాబా ఆవరణలో మోత్కూరు వైపు నుండి రాయగిరి వైపుకి వస్తున్న కారు ఒక బైక్ ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న వ్యక్తికి గాయాల య్యాయి.అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం కారులో భువనగిరి ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వ్యక్తి ముత్తిరెడ్డిగూడెం వాసి కాటిక వెంకన్న(33)గా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 42 శాతం రిజర్వేషన్ సాధనకు బీసీలు

- రాజకీయ ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్
- అంబేద్కర్ విగ్రహం దగ్గర మౌన దీక్ష




**తొలి అక్షరం:వలిగొండ, సెప్టెంబర్, 06:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని వారన్నారు. బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గాజుల ఆంజనేయులు మెరుగు వెంకటేశంఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్యనాన్నంచర్ల రమేష్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు ఉద్యమకారుడు జోగు అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్ చేగురి అజయ్ పట్నం బాలయ్య పబ్బు స్వామి సేట్టయ్యకొండూరు సత్తయ్య. తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా...?

- ఇకనుండి రాజకీయ పతనం మొదలైంది
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్




**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 06:** షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనకు దిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 10,500 కోట్ల రూపాయలకు చేరుకున్నా, ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై పరోక్ష దాడి అని తీవ్రంగా విమర్శించారు. ఆయన పేర్కొన్నదేమనగా, గత మూడు రోజులుగా అనేక డిగ్రీ కళాశాలలు మూతపడినా ప్రభుత్వం కనీసం స్పందించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యల పట్ల మాత్రం అసమర్థత ప్రదర్శిస్తోందని విమర్శించారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం, రాష్ట్ర యువతను నిరాశలోకి నెట్టే దిశగా ఉంది. వెంటనే విద్యా వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించాలి. లేకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి సమాజం తగిన గుణపాఠం చెబుతుంది అని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకుల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్, అనిల్ నాయక్, పవన్ నాయక్, మనోజ్, గణేష్, మాణిక్యం, మహేష్ తదితరులు ఉన్నారు.



# వైద్య సేవలు అందించడంలో సిటీ స్కాన్ కీలకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**తొలి అక్షరం/భూపాలపల్లి:** పేద ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో ఆధునిక సీటీ స్కాన్ యంత్రం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ప్రమాదాలు, అత్యవసర సేవలు, నిపుణుల వైద్య నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గురువారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సంస్థ తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా సమకూర్చిన ఆధునిక సీటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు అధికారికంగా అందజేసింది. సంస్థ డైరెక్టర్ ప్రతీక్ కుమార్ చక్రవర్తి, డిప్యూటీ మేనేజర్లు డా. పి. వేణుబాబు, సునీల్ కుమార్, ఆసుపత్రి సూపరి ంటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది: జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర







**తొలి అక్షరం/ములుగు నవంబర్ 06:** జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం వేంకటపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామము లోని మారేడుగొండ చెరువులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ %d% స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు, జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సల్మాన్ రాజు, లక్ష్మీదేవిపేట సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్లతో కలిసి చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 సం//నకు (478) సీజనల్ చెరువులు, (02) రిజర్వాయర్ లు మరియు (08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షలచేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణి ద్వారా చేపల ఉత్పతి మరియు దిగుబడులు పెరగడం, మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం, దళారుల ప్రమేయం తగ్గడం, మత్స్య కారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం, ఇతర ప్రాంతాలకుఎగుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్.ఎ.ఎస్. మౌనిక, ప్రజా ప్రతినిధులు, మత్స్య కారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రత్యేక ముద్ర..

- వ్యూహ, ప్రతి వ్యూహాలతో ప్రత్యేకత చాటిన షాద్ నగర్ ఎమ్మెల్యే
- ప్రశంసించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్..
- ప్రతిరోజు ఉప ఎన్నికల ప్రచారానికి వీర్లపల్లి
- గెలిస్తే కీలక భాగస్వామి తానే..
- ఎమ్మెల్యే అంకితభావం పై సర్వత్ర అభినందనలు..





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 06:** కొందరు పదవి కోసం పనిచేస్తారు.. పదవిలో ఉన్నం కదా మిగతా సంగతులు మనకెందుకు అనుకుంటారు కొందరు..? మరి కొందరు మాత్రం పార్టీ కోసమే అంకితభావంతో పని చేస్తారు.. పార్టీకి ఎక్కడ అవసరం ఉన్నా కనిపెట్టి తమ వంతు కృషిని అందిస్తుంటారు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి రెండో రకం.. పదవిలో ఉన్నా కదా.. మనకెందుకులే.. అనుకోకుండా ఒక విజయం మీద ప్రాణం పెట్టాడు.. చిత్తశుద్ధితో ప్రతినిత్యం పనిచేస్తే గెలుపు కోసం కృషి చేస్తున్నాడు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి ఇది. ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ చేస్తున్న ఎన్నికల ప్రచారం వ్యవహారంలో సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు అభినందనలు కురిపించారు. ఇటీవలే జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రత్యేక కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో హాజరైన వీరు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న ప్రచార పనులపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రశంసనీయమైన ఆయన కృషి గురించి చెప్పుకుంటే.. **ఇవీ అడుగులు..** షాద్ నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించాక వీర్లపల్లి శంకర్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. ఇక్కడ నిత్యం అభివృద్ధి కార్యక్రమాలు షాద్ నగర్ లో చేపడుతూ, రాజధానికి వెళ్లి మంత్రులను నిత్యం కలుస్తూ నిధులు మంజూరు చేయిస్తూ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. అయితే ఇదే తరుణంలో దూసుకు వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోకస్ చేశారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చే దిశగా నిత్యం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వెళుతూ అక్కడ వివిధ కార్యక్రమాలలో తన భాగస్వామ్యాన్ని చాటుకున్నారు. ఆయన వెంట నియోజకవర్గ కీలక నాయకులు కూడా వెళ్లి ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఒకవైపు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూనే మరోవైపు జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. ఈ ఎన్నికలలో క్షణం కూడా విరామం తీసుకోకుండా ఇటు షాద్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి పనులను, మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పనులను ఒంటి చేత్తో నడిపిస్తూ శభాష్ శంకర్ అనిపించేలా ముందుకు సాగుతున్న ఆయన పేరు సర్వత్ర ఆకట్టుకుంటుంది. **శంకర్.. నువ్వు సూపర్..** జూబ్లీహిల్స్ పై ఎన్నికలలో కేవలం ఇంటింటి ప్రచారానికి మాత్రమే పరిమితం కాకుండా నియోజకవర్గంలో వ్యూహ ప్రతి వ్యూహాలను రచిస్తూ అక్కడి ప్రజలు అధికార పార్టీ గురించి ఆలోచించేలా చేస్తున్నారు. అలాగే ప్రత్యర్థులను దెబ్బతీసే విధంగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ కోసం ఆయన శ్రమిస్తున్న తీరును పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రశంసిస్తుండడం విశేషం. ఎప్పటికప్పుడు అక్కడి నాయకులు కార్యకర్తలతో సమావేశం అవుతూ పార్టీ విజయానికి వ్యూహరచన చేస్తూ పూర్తిస్థాయిలో తనకు అప్పగించిన విధులను ఆయన నిర్వహిస్తున్న తీరు శభాష్ శంకర్ అనేలా ఉంది. ప్రత్యర్థులు కూడా శంకర్ సామాన్యుడు కాదు.. అనే రీతిలో ఆయన ముందుకు సాగుతుండడం విశేషం. ఆయన ప్రతి అడుగు ప్రత్యర్థులకు చెమట పట్టిస్తుందనేది నిర్వివాద అంశం. ఏది ఏమైనా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే శంకర్ స్థాయి మరింత పెరుగుతుంది అనడంలో సందేహం లేదు.



## జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



**తొలి అక్షరం/భూపాలపల్లి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జన్మదినం సందర్భంగా గురువారం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, పరిపాలనా పరమైన పనితీరు, ప్రజల పట్ల సేవాభావం ప్రశంసనీయం అని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**- బీసీ నేత సురేష్ యాదవ్**




**తొలి అక్షరం/మిర్యాలగూడ/నవంబర్ 6:** పార్టీలకు అతీతంగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి బీసీ ల సత్తా చాటుదామని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ పిలుపునిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలందరూ ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. బీసీలందరూ ఇప్పుడు ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ ను గెలిపించుకోకపోతే వచే ఎన్నికల్లో ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్ లు ఇవ్వరని అన్నారు. గత 10 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో పెద్ద ఎత్తున స్వచంధ కార్య క్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది పేద వాళ్లకు ఆర్థిక సహాయం చేస్తూ పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు.

## హర హర మహాదేవ..!

**ఆద్యంతం.. భక్తి పారవశ్యం**

**సేవల్లో మెరిసిన సదర్ శ్రీను**

**రామేశ్వరంలో భజన భక్తులకు సన్మానంతో పాటు రాగి చెంబుల బహుకరణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 06:** కార్తీక మాసం శివుడు - విష్ణువు ఇద్దరికీ అత్యంత పవిత్రమైన మాసం. ఈ నెలలో పవిత్ర స్నానాలు చేయడం, వ్రతాలు ఆచరించడం, దీపారాధన చేయడం, దానధర్మాలు చేయడం ఎంతో విశిష్టమైనవి. ఇంత గొప్ప పవిత్రమైన రోజున షాద్నగర్ ఉత్తర రామేశ్వరం దేవాలయం భజన భక్తుల పాటలతో, శివనామస్మరణతో ఆధ్యాంతం భక్తజనంతో పులకించిపోయింది. దైవారాధనలో లీనమైన భజన మండలి భక్తులను ప్రముఖ సామాజికవేత, రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) అభినందించారు. భజన మండలి సభ్యులను సన్మానిస్తూ వారికి రాగి చెంబులను బహూకరిం చారు. పవిత్ర కార్తీక మాసం రోజున భజన భక్తులకు సేవ చేసే అదృష్టం కలిగించిన శివయ్యకు భక్తి శ్రద్ధలతో పూజల ఆచరిం చారు. అటు సేవలో..ఇటు ఆధ్యాత్మిక చింతనతో అందరికీ ఆదర్శంగా నిలిచిన సదర్ శ్రీను సేవలను పలువురు కొనియాడారు.

# ఆకేరు వాగు గొంతు నొక్కుతున్న ఇసుకాసురులు! వందల ట్రిప్పులతో విధ్వంసం

**పగలు-రాత్రి తేడా లేదు, యథేచ్ఛగా ట్రాక్టర్ల దండు**

**పంట పొలాల విధ్వంసం, భూగర్భ జలాలకు ముప్పు**

**అధికారుల మౌనం వెనుక మాఫియా అండదండలు ఉన్నాయా?**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 6:** నైతిక విలువలను, పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కుతూ.. నెల్లికుదురు మండలం, మునగలవీడు గ్రామ శివారులోని ఆకేరు వాగు పరిధిలో ఇసుక మాఫియా చెలరేగిపోతోంది. పదుల సంఖ్యలో యంత్రాలతో, ట్రాక్టర్లతో ఏకంగా వందల ట్రిప్పుల ఇసుకను దర్జాగా తరలించుకుపోతుండడంతో వాగు రూపురేఖలు మారిపోతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు, స్థానిక రైతుల ఆర్తనాదాలు కలగలిపి ఈ ప్రాంతంలో ఇసుక దందా తీవ్ర



చర్చనీయాంశంగా మారింది. ఇసుక మాఫియా కార్యకలాపాలు అత్యంత వ్యవస్థీకృతంగా సాగుతున్నాయి. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఏకకాలంలో వాగులోకి దిగుతున్నాయి. వాగు మధ్యలో భారీ గుంతలు తవ్వి, మట్టితో సహా ఇసుకను తోడేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎలాంటి భయం లేకుండా ఇసుకను తరలిస్తూ, వందల ట్రిప్పులను పక్క జిల్లాలకు తరలిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన వాల్టా చట్టం ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ తవ్వకాల వలన ఆకేరు వాగులో నీటి మట్టాలు అత్యంత వేగంగా పడిపోతున్నాయి. వాగు ఆధారంగా బతుకుతున్న వేలాది మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. వాగులో ఏర్పడిన లోతైన గుంతల కారణంగా సమీపంలోని బోరుబావులు, బావుల్లో నీరు అడుగంటిపోతోంది. అంతేకాకుండా, ఇసుక తరలించే మార్గాల కోసం రైతుల పంట పొలాలను, తోటలను ట్రాక్టర్లతో తొక్కుకుంటూ పోవడంతో వేలాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. అంతటి బహిరంగంగా సాగుతున్న ఈ అక్రమ రవాణాపై స్థానిక రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ దందా వెనుక కొంతమంది రాజకీయ అండదండలు, అధికారుల మౌన సహకారం ఉందనేది స్థానికుల ప్రధాన ఆరోపణ. ప్రభుత్వానికి కోట్ల రూపాయల రాయల్టీ నష్టాన్ని కలిగిస్తున్న ఈ ఇసుక దోపిడీపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, బాధ్యులపై ఉక్కుపాదం మోపాలని, ఆకేరు వాగును కాపాడాలని ప్రజలు బలంగా డిమాండ్ చేస్తున్నారు.

# ఆత్మకూరు(ఎం)కుమ్మరుల మండల కమిటీ ఎన్నిక

**కుమ్మరి వృత్తిదారుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశం డిమాండ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం మహాసభ ఘనంగా జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నడికూడి జయంతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరు ఆంజనేయులు సూచనలతో యాదాద్రి భువనగిరి జిల్లా సలహాదారుడు పోరండ్ల లింగయ్య ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా స్థాయిలో గ్రామ,మండల కమిటీల ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు జిల్లా కార్యవర్గ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండలంలోని 23 గ్రామాల నుంచి కుమ్మరి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. గ్రామ కమిటీలకు,మండల కమిటీలకు సన్మానాలు నిర్వహించి సభ్యులను అభినందించారు. ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షునిగా కొత్తపల్లి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా నరుకుడుబిందెల అంజయ్య, కోశాధికారిగా ఎనగందుల నగేష్, గౌరవ అధ్యక్షులుగా మారుపాక మల్లేష్,గౌరవ సలహాదారులగా నరుకుడు బిందెల సైదులు, వృత్తిదారుల విభాగం



పోరండ్ల సత్తయ్య,మారుపాక అంజయ్య, యువత విభాగం అధ్యక్షులు గర్షకోట నవీన్ కుమార్ లను 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న కుమ్మరి వృత్తిదారులు ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం పొందేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించి, మట్టి పాత్రల తయారీకి అవసరమైన ఆధునిక పరికరాలు, సాంకేతిక సహాయం, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని, గ్రామ దేవతల వద్ద సేవలు అందిస్తున్న కుమ్మరులను పూజారులుగా గుర్తించి వారికి ఎండోమెంట్ దేవాలయాల తరుపున తగిన పారితోషికం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్



మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి కులాన్ని బీసీ-బీ విభాగం నుండి బీసీ-ఏ విభాగంలోకి మార్చాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 లక్షల కుమ్మరి జనాభాకు నామినేటెడ్ పోస్టులు,రాజకీయ హక్కులు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు,పెద్ద సంఖ్యలో కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి గంగాధారి జంగయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేశం,ఉపాధ్యక్షులు గంగాధర పరమేష్ ,దేవరుప్పల మల్లేష్, కార్యదర్శి ఎనగందుల నాగరాజు,సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు,లీగల్ సెల్ తాడూరి బాలమల్లయ్య,మీడియా విభాగం గంగదారి శ్రవణ్, రాజకీయ విభాగం మారుపాక బిక్షపతి,తుర్కపల్లి అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య,ఆలేరు అధ్యక్షుడు గంగాదారి సుధీర్, ఆయుర్వేదిక్ డాక్టర్ ఆరూరి బాలనరసయ్య మరియు 23 గ్రామాల కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మట్టి దొంగల గుండాగిరీ....!

**● సమాచారం సేకరిస్తున్న రిపోర్టర్ పై దాడికి యత్నం ● లోకల్ రిపోర్టర్లు ఉండగా మీరెందుకు వచ్చారంటూ బూతు పురాణం ● కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత రిపోర్టర్ ● ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకు పోతున్న మాయగాళ్లు ● రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదుసంబంధిత రెవెన్యూ అధికారి మాట కూడా వినని వైనం ● సదరు వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది ఫిర్యాదు**

**తొలి అక్షరం/కొందుర్గు,నవంబర్ 06:** మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు... తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా వస్తే ఊరుకునేది లేదంటూ బెదిరింపులకు దిగడమే గాక ఒక అడుగు ముందుకేసి దాడి చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు.. అక్రమ మట్టి వ్యాపారంలో అందే వేసిన చేయిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై తమ పవర్ చూపే ప్రయత్నం



చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం కస్తూర్బా గాంధీ హాస్టల్ దగ్గర గురువారం చోటుచేసుకుంది. కస్తూరిబా గాంధీ హాస్టల్ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 109 పూర్తిగా ప్రభుత్వ భూమి. అక్రమార్కులు సరిగ్గా ఇదే భూమిని టార్గెట్ గా చేసుకుని మట్టిని దోచుకుంటున్నారు. పట్ట పగలు జెసిబిలు పెట్టి టిప్పర్ల ద్వారా భారీ ఎత్తున మట్టి తరలింపు చేస్తున్నారూ . రాత్రుల్లో అయితే విచ్చలవిడిగా వాహనాలు నడుస్తున్నాయని పెద్ద ఎత్తున ఇటాచిలతో కూడా భారీ శబ్దాలతో వాహనాలు వెళ్తూ ఉంటాయని స్థానికంగా తెలుస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రిపోర్టర్లు అక్కడికి



చేరుకుని జరుగుతున్న తతంగం విషయంలో కొందుర్గు తహసిల్దార్ కు ఫోన్ చేసి సమాచారం చేరవేసారు. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారినీ అక్రమంగా మట్టి తరలించే స్థలానికి పంపించారు. సంబంధిత అధికారి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, జెసిబిని పోలీస్ స్టేషన్ కి తరలించమని చెప్పగా మట్టి మాఫియా మాత్రం ఏమాత్రం అధికారి మాట వినకుండా టిప్పర్ను తప్పించారు. ఆగ్రహించిన సదరు రెవిన్యూ సిబ్బంది లారీ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. **రిపోర్టర్ల పై రౌడీయిజం** ఈ అక్రమ దందా విషయాన్ని తహసిల్దార్ కు సమాచారం చేరవేసినందుకు మట్టి మాఫియాకు చెందిన మాలిక్, సంతోష్ రెడ్డి అనే వ్యక్తులు రిపోర్టర్ల పై తమ రౌడీయిజం చూయించారు. ఒక స్థాయిలో రిపోర్టర్ ని కొట్టడానికి కూడా ప్రయత్నించడంతో సదరు రిపోర్టర్ కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# భవిత సెంటర్లలో సిబ్బంది కొరత

**సమస్యలతో సతమతమవుతున్న సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు**

**తొలి అక్షరం/షాద్ నగర్ నవంబర్ 06:** ప్రత్యేక అవసరాలు కలిగిన (సీడబ్ల్యూఎస్ఎన్) విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో జిల్లాలో సిబ్బంది కొరతతో, వసతుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో టిఆర్టిఎఫ్ (తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్) నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యాధికారి ఏ. రమేష్‌కుమార్ ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి మునగాల సతీష్‌కుమార్ , ఐ.ఇ.ఆర్.పి (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్)లను ప్రతి మండలానికి కనీసం ఇద్దరు చొప్పున కేటాయించాలని, వీరికి ప్రస్తుతం చెల్లిస్తున్న గౌరవ వేతనాన్ని రూ. 19,000 నుండి బేసిక్ పే సహా రూ. 31,500కి పెంచి 010 పద్ధతి ద్వారా అకౌంట్‌లో నేరుగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భవిత సెంటర్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడుస్తున్నందున, ప్రతి సెంటర్లో బిహేవియర్ థెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్ ఒక్కొక్కరిని నియమిస్తే (ఐ ఈ ఆర్ పి) లకు మరింత సహకారంగా ఉంటుందని, దీని వలన సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల అవసరాలను మరింత సమర్థంగా తీర్చవచ్చని సూచించారు. ఇక ప్రస్తుతం 21 మండలాల్లో కేవలం 7 మంది మాత్రమే కేర్ గివింగ్ వాలంటీర్లు పనిచేస్తున్నారని, ప్రతి భవిత సెంటర్లో వారిని కూడా తప్పనిసరిగా నియమించేలా మండల విద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తమ నియామక పాఠశాలలోనే సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల బోధన బాధ్యతలు కొనసాగించేలా చూడాలని, వారిని వేరే ప్రాంతాలకు డిప్టేషన్ ద్వారా పంపకూడదని టిఆర్టిఎఫ్ నాయకులు డీఈఓ ను కోరారు. ఈ సందర్భంగా డీఈఓ ఏ. రమేష్‌కుమార్ ,అన్ని మండలాల్లో ఐఆర్ఎఫ్ లు మరియు కేర్ గివింగ్ వాలంటీర్లను త్వరితగతిన నియమించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ అందుబాటులో లేని కారణంగా, టిఆర్టిఎఫ్ ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ బి.దేవ సహాయం ని కలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ...భవిత సెంటర్ల పనితీరు, వసతులపై డీఈఓ, సీఎంఓ, ఏఎంవో మరియు సంబంధిత అధికారులతో సమీక్ష



జరిపి, స్వయంగా భవిత సెంటర్లను పర్యవేక్షిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ గౌరవాధ్యక్షులు కొండరెడ్డి పోశయ్య, మంగులాల్ , ప్రధాన కార్యదర్శి మునగాల సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యూహం

**మాగంటి గెలుపు కోసం ముమ్మర కృషి!**

**సోమాజిగూడ డివిజన్‌లో 9 బూత్ లకు ఇంచార్జ్‌గా ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ**

**తన ప్రచార వ్యూహంతో కార్యకర్తల సహకారంతో ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్న వైనం**

**సోమాజిగూడలో కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్ లు సక్సెస్**

**కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**







**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 06:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరులో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత గెలుపు కోసం పార్టీ అగ్ర నాయకత్వం, శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తనదైన మార్కుతో దూసుకుపోతున్నారు. ఆయనకు కేటాయించిన సెగ్మెంట్లలో ముమ్మర ప్రచారం చేపడుతూ కార్యకర్తలతో కలిసి మాగంటి విజయానికి పదునైన వ్యూహాలను అమలు చేస్తున్నారు. **సోమాజిగూడ కేటీఆర్ రోడ్ షోల వెనుక నవీన్ రెడ్డి కృషి** బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం, ఈ ఎన్నికలో పార్టీ స్టార్ క్యాంపెయినర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలను తనకు కేటాయించిన సోమాజిగూడ సెగ్మెంట్ లో విజయవంతం చేయడంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కృషి ఎంతో ఉంది. కేటీఆర్ పర్యటనలకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, కార్నర్ మీటింగ్‌ను సక్సెస్ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పార్టీ లోని సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లతో కలిసి ఎన్నికల్లో అమలుపరిచే వ్యూహాల పై ఎప్పటికప్పుడు చర్చిస్తూ కింది స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ వారితో కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్న తీరు అందరిని ఆకార్శిస్తుంది. **అధికార పార్టీ మోసాలను ఎండగడుతూ...** నవీన్ రెడ్డి తన ప్రచారంలో కేవలం బీఆర్ఎస్ విజయానికి కృషి చేయడమే కాకుండా,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికార పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తూ, హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతు భరోసా,500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపిస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గానికి ఎంత బాకీ ఉందో ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలతో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్తారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో ప్రజలు ఆగమైపోతున్న తీరును ప్రజల మధ్య ఎండగడుతూ,బీఆర్ఎస్‌కు అనుకూల పవనాలు వీచేలా ప్రయత్నిస్తున్నారు. **నవీన్ రెడ్డి మార్క్ ప్రచారం..** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తనకు కేటాయించిన సెగ్మెంట్ లో నవీన్ రెడ్డి ప్రచార శైలి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకపక్క వ్యూహాత్మకంగా అధికార పార్టీని విమర్శిస్తూనే, మరొకవైపు కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేస్తూ ఆయన తన పనితీరును నిరూపించుకుంటున్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, నవీన్ రెడ్డి పార్టీ నాయకత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఆయన మరింత కీలకంగా మారనున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సంస్థగత సమీక్షా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 06:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్బంగా 11 వ తేదీన జరిగే పోలింగ్ కు సంబందించిన పోల్ చీటీలు, ఎలక్షన్ రోజు చేపట్టవలసిన పనుల గురించి వెంగల్ రావు నగర్ లో 76,77,78,79,91 పోలింగ్ బూత్ లలో సంస్థగత సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లలో కూర్చునే ఏజెంట్ లకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది. పోలింగ్ ముగిసేంత వరకు పోలింగ్ బూత్ లను ఏజెంట్ లు ఎవరు కూడ విడిచి వెళ్ళవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమలో వెంగల్ రావు నగర్ నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్ట్ రమేష్ బాబుకు మాతృవియోగం నిమ్మరాజు పరామర్శ

**తొలి అక్షరం/గుంటూరు నవంబర్ 06:-** పెదనందిపాడు కేంద్రంగా విశాలాంధ్ర దినపత్రికకు సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేసిన ముసునూరు రమేష్ బాబుకు మాతృవియోగం సంభవించింది. గుంటూరులోని స్వగృహంలో భరతమాత సుశీల (93) బుధవారం ఉదయం కన్నుమూయగా, సాయంత్రం అంత్య క్రియలు జరిగాయి. రమేష్ బాబు తండ్రి విశ్రాంత ఉపాధ్యా యులు వీర రాఘవయ్య (99) సరిగ్గా 6 నెలల క్రితమే పరమపదించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబు, ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గానికి సిపిఐ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి సన్నిహితుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు గురువారం వారి నివాస గృహానికి వెళ్లి, ఆరు మాసాల్లోనే తల్లిదండ్రులను కోల్పోయి విషాదంలో వున్న రమేష్ బాబును పరామర్శించి, ఓదార్చారు.

# ఇన్చార్జి కార్యదర్శిలతో నడుస్తున్న ఏనుమాముల వ్యవసాయ మార్కెట్

**ఆసియా ఖండంలోనే అతిపెద్దది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చిన్న చూపు**

**సిసిఐ కొనుగోలు విధానాలను సడలించాలి**

**తడిచిన మక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్**




**తొలి అక్షరం/వరంగల్:** రైతులు ఆరుగాలం కష్టపడి వాననక ఎండనక పండించిన పంట ప్రభుత్వ ధరకు అమ్ముకోవడానికి వరంగల్ ఏనుమాముల మార్కెట్ కు తీసుకొస్తే నానా రకాలుగా ఇబ్బందులు పెడున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ మార్కెట్ కు వచ్చిన సందర్భంగా రైతులు పంట అమ్మకం విషయంలో పడుతున్న ఇబ్బందులు, మార్కెట్లో తీసుకొచ్చిన భద్రత అనేకమైన మార్కెట్ సమస్యల గురించి మెమోరండాన్ని అందజేశారు. సంఘ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్లో పత్తి ధరలు అడిగి తెలుసుకోవడం కాంటాలను చెక్ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఈరోజు వరకు పాలకవర్గం లేకపోవడం ఇన్చార్జి కార్యదర్శిలతో మార్కెట్ను నడిపించడం చూస్తే రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకంగా వ్యవహరిస్తున్నాయో దీన్ని పట్టి చూస్తేనే అర్థమవుతుంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ) రైతుల నుండి పత్తి ని నేరుగా మద్దతు ధర ( %మీరా%) కి కొనుగోలు చేయడం, రైతులు పత్తి పంట%జజ×% కి అమ్ముకొనుటకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మద్దతు ధర కింటాకు 8110 పత్తిని కొనుగోలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందో రాదో అని బిక్కుబిక్కుమంటూ చూస్తూ ఉంటారు ఈ సంవత్సరం రైతులకు పంట చేతికి రావడమే కష్టంగా ఉంది కొద్ది గొప్ప చేతికొచ్చిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంటను అమ్ముకోవాలని ఆలోచనలో రైతులు ఉన్నారు ఇందులో భాగంగానే సిసిఐ కి అమ్ముకోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు పెడుతున్న ధర కంటే %జజ×% పెడుతున్న ధర ఎక్కువగా ఉండడం మూలంగా పండించిన కొద్ది గొప్ప పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవడానికి మార్కెట్ కు పంటను తీసుకొస్తే అనేకమైన నిబంధనలు విధించడం జరుగుతుంది. దీనివలన రైతులు %మీరా% ధరకు పంటను అమ్ముకోకుండా ప్రైవేటు వ్యాపారస్తులకు 1000 రూపాయల నుండి 3000 రూపాయలు వరకు క్వింటాల్ తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రైతులు నష్టపోకుండా ఉండాలంటే ఈ క్రింది డిమాండ్లను అమలు చేయాలి అని కోరారు. తేమశాతాన్ని 12 శాతం నుండి 18 శాతానికి పెంచాలి. రైతు పంట అమ్ముకునే విషయంలో స్లాట్ బుకింగ్ ను తొలగించాలి ఎలాంటి నిబంధనలు లేకుండా పంట నమ్ముకునే విధంగా చూడాలి. ఎకరాకు 7 కింటన్ల పత్తి మాత్రమే కొంటామనే నిబంధనలను ఎత్తివేస్తూ పాత పద్ధతినీ అమలు చేయాలి. రైతులు పంట అమ్మిన 24 గంటల్లో రైతు అకౌంట్లో రూపాయలను జమ చేయాలి. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతుల పంటలు తడవకుండా షెడ్లు నిర్మించాలి, డ్రైనేజీని ఏర్పాటు చేయాలి. తడిచిన పత్తిని, మొక్కలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. పైన తెలిపిన డిమాండ్లను తక్షణమే నెరవేర్చి రైతులు స్వేచ్ఛగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు అమ్ముకొనే విధంగా చూడాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బి.రవీందర్ సోమిడ్డి సాంబయ్య కోశాధికారి సిర్ల రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సౌకర్యార్థమే మా ధ్యేయం

**తొలి అక్షరం/సింగనమల నవంబర్ 06:-** నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సింగనమల మండలం సింగనమల క్రాస్ వద్ద మహిళలు ప్రజలు రాత్రిపూట అనంతపురం టు తాడిపత్రి తాడిపత్రి టు అనంతపూర్ ప్రజల సౌకర్యార్థం బస్సు స్టాప్ వద్ద చీకటిగా ఉండడంతో ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఏపీ ట్రాన్స్కో వారి సహకారంతో మరియు చక్రాయిపేట సర్పంచు పంచాయతీ కార్యదర్శి వీరి సహకారంతో కరెంటు స్తంభాలు నాటించి స్తంభాలకు ఇరువైపులా వీధిలైట్లు వేయించడం జరిగింది అందుకు మండల ప్రజలు ప్రయాణికులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు

# వరంగల్ లో ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్ శుభారంభం

**సందడి చేసిన ప్రముఖ సినీ తార శ్రీలీల**








**తొలి అక్షరం/వరంగల్:** రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్.బ్రదర్స్, దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా, 2025 నవంబరు 6వ తేదీన, తెలంగాణలో చరిత్ర సృష్టించిన వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికులైన పి. వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు,దివంగత పి. సత్యనారాయణ ల సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ - సంప్రదాయాన్ని,ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగలోలోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొంది. కొండా సురేఖ,రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి,కొండా మురళీధర్ రావు,మాజీ ఎమ్మెల్సీ ముఖ్య అతిధులుగా విచ్చేసి, షోరూమ్ ప్రారంభోత్సవం చేసి, ఆర్.ఎస్. బ్రదర్స్ నిర్వాహక బృందాన్ని అభినందించారు. ప్రముఖ సినీతార శ్రీలీల జ్యోతిని వెలిగించి,కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూమ్ ను సందర్శించి వరంగల్ లోని షాపింగ్ ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు. వరంగల్ షోరూమ్లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో- కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్ట్రన్ వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. సంస్థ ఛైర్పర్సన్,హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు,తమ వరంగల్ షోరూమ్లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణ రాజమౌళి- భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు. సంస్థ హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్ కు విచ్చేయాల్సిందిగా కోరారు.

# రామాపురం మండలానికి 250 కింటాల్లు ఉలవలు మంజూరు

**- మండల వ్యవసాయ అధికారి వై నాగమణి**

**తొలి అక్షరం/రామాపురం నవంబర్ 06:-** ప్రత్యామ్నాయ పంటలో భాగంగా మండలము లోని అన్నీ రైతుసేవా కేంద్రాలలో ఉలవ విత్తద సరఫరా జరుగుననీ రామాపురం మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఉలవ విత్తనాల కోసం పట్టాదారు పాసు పుస్తకము, రైతు ఆధార్ కార్డు మొబైలు నెంబరు సంబంధిత రైతుసేవా కేంద్రము నందు సంప్రదించగలరనీ ఉలవలు 10 కిలోలు ప్రభుత్వ పూర్తి ధర 560 (ప్రస్తుత) సబ్సిడీ 448 రూపాయలు పోను రైతు వాట 112 రూపాయిలు అని ప్రభుత్వం 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగిందని కావున ప్రభుత్వం పంపిణీ చేసే ఉలవ విత్తనాలు తీసుకున్న రైతులు ఆ విత్తనాలను అమ్ము కోకుండా విత్తనాలను దుర్వి ని యోగం యోగం చేయరాదనీ విత్తనాలను రైతుల అందరు పంటసాగు చేసి, ఈ నందు పంట నమోదు చేయించుకొనవలెనని తెలియజేశారు



# రమేష్ స్వంత భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను దౌర్జన్యంగా కూల్చివేత!





**బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో చలించిపోయే ఘటన**

**ఎవరూ లేని సమయంలో జెసిపితో గోడ ధ్వంసం .. బాధితుడు ఆవేదన**


**నిరుపేద కుటుంబం కష్టార్జిత సొమ్ముతో నిర్మించిన గోడ నేలమట్టం**

**నిందితులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్, ఎస్సై, ఆర్డీవోలకు పిటిషన్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 6:** నెల్లికుదురు మండల పరిధిలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఓ దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. ఎడెల్లి రమేష్ (35) అనే యువకుడు తన స్వంత నిర్మించిన ప్రహరీ గోడను కొందరు దుండగులు దౌర్జన్యంగా కూల్చివేశారు.రమేష్ తండ్రి సాయిమల్లు, కులం ఎస్సీ (మాదిగ), వృత్తి ప్రైవేటు ఉద్యోగం. 1982–83లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో 1864 చట్టం ప్రకారం గ్రామంలోని ఎస్సీ, బీసీ



వర్గాలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయబడ్డాయి. ఆ స్థలాలలో కొందరు బీసీలు ఇల్లు కట్టుకోక, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ వాటాలను విక్రయించగా, రమేష్ ముగ్గురి వాటాలను కొనుగోలు చేసి, సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మించాడు.కానీ నవంబర్ 5వ తేదీ 2025 బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఎవరూ లేని సమయాన్ని చూసి, జెసిపి (నంబర్ TS 08 FB 5504) సహాయంతో 12 మంది వ్యక్తులు వచ్చి ఆ గోడను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు."నేను నిరు పేద కుటుంబానికి చెందినవాడిని. నా కష్టార్జిత సొమ్ముతో నిర్మిం చిన గోడను ఇలా అక్రమంగా కూల్చివేయడం చాలా బాధాకరం. నా అభివృద్ధిని అసూయతో చూసిన కొందరు ఈ దుష్కార్యానికి పాల్పడ్డారు," అని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ ఘటనపై రమేష్ న్యాయం కోసం



కదిలాడు. నెల్లికుదురు మండల తాసిల్దా ర్‌కి, నెల్లికుదురు ఎస్సైకి, తొర్రూరు ఆర్డీవోకి వేర్వేరు పిటిషన్లు సమర్పించాడు. అక్రమంగా ప్రహరీ గోడను కూలగొట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.గ్రామ ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి దౌర్జన్య చర్యలు గ్రామంలో పునరావృతం కాకుండా నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిరుపేదల కష్టాన్ని ఇలా మట్టికరిపించడం చాలా దారుణం" అని వారు అన్నారు. మండల ప్రజలు కూడా స్పందిస్తూ, "రమేష్ లాంటి కష్టపడి ఎదగాలనే మనసున్న వ్యక్తులు ఇలాంటి అన్యాయానికి గురికాకూ డదు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించాలి" అని కోరారు. గ్రామంలో ఈ సంఘటన చర్చనీయాంశమై, ప్రజల్లో ఆవేదన, ఆగ్రహాలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం జరిగే వరకు మేమంతా రమేష్ పక్షాన ఉంటామని గ్రామస్థులు ఐక్యంగా తెలిపారు.

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

**• సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు**

**• 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు**

**వాషింగ్టన్,నవంబర్6:** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్‌ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత




సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

**• చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్**



**ఇస్లామాబాద్,నవంబర్6:** ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్‌– అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టా÷–గ్గ÷ట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్–పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎ÷–గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.



# నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

**• సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు**

**న్యూఢిల్లీ,నవంబర్6:** మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచౌకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి.. మహిళల వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

**• ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక**

**న్యూయార్క్,నవంబర్6:** న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన



ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.